# ముఖచిత్రం

రమాకాంతం పట్టుదలగా ఒక్కో కోర్కె నెరవేర్చుకున్నాడు కొంతమందికి తమకుకావాల్సింది పొందటం చేతనౌతుంది. మాస్టర్ డిగ్రీ డాక్టరేట్ అలాగ్గా తెచ్చుకున్నాడు. రకరకాల ఉద్యోగాలు చేశాడు ఆత్మగౌరవం కాపాడుకోవాలని రిజైన్ చేస్తూవచ్చాడు. ఇప్పుడు అమెరికా వెళ్లాలని ప్రబలాటంగా వున్నది, రెండుమూడుసార్లు యింటర్వ్యూలైనై. యేం లాభించలేదు ఇదిలావుండగా కోరికబలీయమౌతుండగా రమాసుందరి అనే అమ్మాయి ముఖచిత్రం తరుచూ పేపర్లోబడుతూ కంటబడింది. బాగా ఆకర్షించింది. వివరాలు సేకరిస్తే, రెడ్ క్రాస్, లేడీస్క్లబ్ యింకా యితర చిన్ని చిన్నిసంఘాలలో మెంబరు. వయస్సు ముప్పై లోపు ప్రస్తుతం ప్రైవేట్ కంపెనీ నడుపుతున్నాది. మొదటిది వర్కింగ్ ఉమెన్స్‌కోసం వనితా విహార్ అనేహోటల్ దానిలో కాషియర్ దగ్గర్నించీ, సర్వింగ్ క్లీనింగ్, కుకింగ్. అంతా స్త్రీలే ఇంటీరియర్ డెకరేషన్. యంక్వయరీ, రిసెప్షనిస్ట్ స్త్రీలే. రెండుగదులు నగలు. ముత్యాల హారాలు, ఫాన్సీగుడ్స్ స్త్రీలే నడుపుతున్నారు, అంతా గ్రాడ్యుయేట్స్. తర్ఫీదైనవారు,

రమాసుందరి విదేశాలు వెళ్లివస్తూవుంటుంది బిజినెస్ రన్ చేయటంలో కొత్తపద్ధతులు తెలుసుకుని వస్తూవుంటుంది ఈ మధ్యే నర్సరీస్కూల్ ప్రారంభించి చక్కగానడువుతున్నది. స్త్రీలే టీచర్స్ ఇంకా ప్రైవేట్ నర్సింగ్‌హోమ్‌లో పేర్లున్నాయి రమాసుందరికి వాటినీ స్త్రీలే నడుపుతున్నారు.

ఇవన్నీ సేకరించాక కోర్కెబలీయమై రమాసుందరి పెళ్లాడి విదేశం వెళ్లిరావచ్చు అనే ఆలోచనవచ్చింది న్యూ

యార్క్, వాషింగ్టన్, ఎంపైర్ బిల్డింగ్, రాక్ ఫెల్లర్ ఫౌండేషన్ అట్లాంటా, బోస్టన్ నయాగరా చికాగో అన్నీ చూసిరావచ్చు అవకాశం అందితే అక్కడేస్థిరపడచ్చు రెస్టారెంట్ నడపవచ్చు మెల్లిగా స్టేట్స్‌లోనే స్థిరపడచ్చు రమాసుందరి ఊహిస్తూ పోతూ వుంటుంది. ముఖచిత్రం కింద కుమారి రమాసుందరి అని చదివాడు బాన్‌వాయేజ్ అని ఫ్రెండ్స్ విష్‌చేస్తూ వేయించారు.

ఇంటర్వ్యూకి అనుమతించమని వ్రాస్తే తేలిగ్గానే అనుమతించింది రమాసుందరి ముస్తాబై, రిహార్సల్స్ వేసుకుని సరిగ్గా టైమ్‌కి వెళ్ళాడు తన డిగ్రీలూ ప్రస్తుతం చేస్తున్న జాబ్ తన చిరునామా వున్న విజిటింగ్ కార్డ్ జేబులో పెట్టుకుని వెళ్ళాడు.

విజిటర్స్ రూమ్‌లో రివాల్వింగ్ ఛైయిర్లో కూచునివున్నది రమాసుందరి అల్ట్రాక్షిల్ మంచిరంగు పెద్దకళ్ళు మోడరన్ అలంకారం,

నమస్తే మేడమ్! అన్నాడు నిలబడి.

నమస్తే అలా కూచోండి యేమి తెలుసుకోవాలని ఇంటర్వ్యూ అడిగారు అన్నదినవ్వుతూ,

నీలాలంటి కళ్ళు తళ తళలాడాయి.

నాకు డొంకతిరుగుడు పద్ధతి చేతగాదుమేడమ్! అంటూ సొగసుగా కూచున్నాడు సీలింగ్‌ఫాన్ తిరుగుతున్నది పొద్దున పదివన్నర,

బెల్ నొక్కింది సుందరి బోయ్ కాఫీ తెచ్చి యెదురుగా బల్లమీదుంచాడు ఆవిరిలేస్తున్నది మంచివాసన పైన నురగ ఆహ్వానించింది.

థాంక్స్ మేడమ్! అని అందుకున్నాడు.

మీవివరాలన్నీ తెలుసుకునే వచ్చాను నేను మిమ్మల్ని పెళ్లాడాలనే ఆశయంతో వచ్చాను ఇంతవరకూ మీరు అన్ మారీడ్‌గా యెందుకున్నారనేది నా క న వ స రం తిరస్కరించినా బాధపడను కారణమూ అడగను అంటూ విజిటింగ్ కార్డ్ సుందరి యెదుట వుంచాడు.

నేను మీకే విధంగానూ అడ్డురాను సింప్లీఫాలో అవుతానన్నమాట నేను ప్రస్తుతం చేస్తున్నవుద్యోగం తాత్కాలికం గడువుముగియవచ్చింది. నేను బాచులర్ని నావేపునించి యెవరూ మీవద్దకురారు నేను నేను సాయమందిస్తానేతప్ప అబ్జక్ట్ చేయను అది నాతత్వం మీప్రైవేట్ లైఫ్‌నిగురించి అడగను కలగజేసుకోను సలహాగూడా అడిగితేనేయిస్తా గుదిబండలాగా కాను. అవకాశం అందగానే జాబ్‌లో చేరతాను ఫెయిత్‌ఫుల్‌గానే వుంటాను అంగీకారం తెలిపినా తి ర స్క రి ం చి నా యేమనుకోను చాలాసేపు మీ అమూల్యకాలాలన్ని వాడుకోను, అని ముగించి, వేడికాఫీ అందుకుని సగం తాగి కప్పు సాసరూ బల్లమీదుంచాడు మొ హా న యే ర్ప డి న స్వేదబిందువులను కర్చీఫ్‌తో అదుకున్నాడు, యెర్రబడిన పెదిమలద్దుకున్నాడు. అప్పుడు విజిటింగ్ రూమంతా కలయజూశాడు మోడరన్ ఫర్నిచర్ గోడలకి మోడరన్ అలంకారాలు గది అద్దంలాగా మెరుస్తున్నది గోడగడియారం కొత్తమోడల్ పెండ్యులం ఆడు

తున్నది యేమంటుందోనని, ఆదుర్దాతో సుందరి ముఖం మీదికి దృష్టి తిప్పాడు రమాకాంతం ఆహ్లాదకరమైన నవ్వుముఖం సుందరిది ఇష్టమే అనబోతున్నదని అనుకున్నాడు అంగీకార సూచకంగా తలవూపుతుంది అని మంత్రించబడినట్టు చూస్తున్నాడు,

మీరు చెప్పిన పాయింట్సన్నీ, నాకు అనుకూలంగా, ఆనందమిచ్చేవిగావున్నాయి కాని నేనుచెప్పేది మీరూ నిదానంగా వినాలి నాకు టెలిపతీ వున్నది అంతేగాక పరేంగిత జ్ఞానమున్నది, అవీ పూర్వజన్మఫల దివ్యజ్ఞానంవల్లవచ్చాయి మీరు లోపలి కడుగిడుతున్నప్పుడే యీ అందగాడి నిదివరకెక్కడో చూసి నట్టున్నదే! అనుకున్నాను సరిగ్గా గుర్తువచ్చింది అంతేగాక నావద్ద ఒక ముఖచిత్రమున్నది దానిని మీరు చూడాలి అంటూ గోద్రేజ్ డ్రాయర్ సొరుగులాగి ఎన్‌ర్జిడ్ ముఖచిత్రం వర్ణచిత్రం పైకితీసి సొరుగుమూసింది. ఆచిత్రం మీద పులిపింకాగితంవున్నది దాన్ని తొలగించకుండానే అందించింది. అందించటం గూడా వంటిసొగసుగా అందించింది, అందిస్తున్న చెయ్యిచూశాడు, అందమైనచేయి గోళ్లకురంగు బంగారుగాబుసున్న విలువైన వాచీ వున్నది. మళ్లాకుదురుగా కూచున్నది రమాకాంతం ముఖచిత్రంమీద కాగితం తొలగించనే లేదు చిత్రం ఒళ్లోపెట్టుకుని, రమాసుందరినే చూస్తూకూచున్నాడు.

కిందజన్మలో మీరు, నాజీవితంలో, నాకు సరిగ్గా యవ్వనం వచ్చిన సమయంలో తారసిల్లారు ఇప్పుడు మాట్లాడినకంటె అనుకూలంగా, తీయగా ఆశాజనకంగా మాట్లాడారు

అప్పటికేమీరొకపథకం వేసివుంచారనీ, తరుణం కోసం చూస్తున్నారనీ వూహించలేకపోయాను. నేను అందాను. ఆంటీ ఐయామ్‌హాండీ అన్నమాట ఇప్పుడూయేదో పథకంవేసి వట్టే వున్నారు అప్పుడు వూహకూ అందలేదు అద్దాలాడుతున్నారని అలోచనేలేదు ఆ వ య స్సు అలాచేసింది ము ఖ్యం గా మీ ఆదాయంలో టెన్ పర్సెంట్ మీకోసముంచుకుని తక్కినదంతా నాచేతిలో పెడ్తానన్నారు అదొకపెద్ద ప్రలోభం కృష్ణుడు చూడండీ కర్ణునికి రాజ్యప్రలోభం ధర్మరాజు కర్ణునే రాజరాజుగా అంగీకరిస్తాడట, ద్రౌపది కర్ణుని తన ఆరవభర్తగా ఆగీకరిస్తుందట రెండు ఆశలు పెట్టాడు అంటే కాంతాకనకాల్ని యెర పెట్టాడు కానికర్ణుడు యెరతినలేదు ప్రలోభానికి లొంగలేదు. అర్జునునికి వెరిచి పాండవుల పక్షం చేరానని నిందపడతాను అన్నాడట నాకు చూపినరెండో ప్రలోభం అత్తవారివల్ల వచ్చే వుపద్రవాలు వుండవన్నారు మీరు మీమారీడ్ లైఫ్‌కీ, పెళ్లికి పిల్లను యెన్నిక చేసుకోటానికీ? మీవారికీ మీకూ యెటువంటి సంబంధం వుండబోదని ఒప్పందం చేసుకున్నామని నమ్మబలికారు, నమ్మాను రెండూ రెండే బలంగా ఆకర్షించాయి బోల్తాపడ్డాను నాకు డబ్బులేదు అందంలేదు, అండదండలేదు ఆర్జన లేదు ఆశావాదిని అంతే లొంగిపోయినా సాంఘిక కట్టుబాటు లేకపోతేనేం బాగానేవుంటాననుకున్నా యేవగింపు, చాకిరీ వుండపు దాసినికాను అని భ్రమలో పడ్డాను అభ్రమే నాకెరీర్‌కి గండిపడేసింది జీవితప్రవాహంలో కొట్టుకుపోయినా జీవచ్ఛవాన్ని అయినా జీవశక్తివున్నదిగనక సంతుగలిగింది. నాచాటున స్వేచ్ఛాప్రణయం జరపుకోవచ్చునే నన్నుదగ్గర పెట్టుకుని, ఆనెస్ట్ అన్నీ దయగలవాడవనీ, పెద్దమనిషివనీ గౌరవనీయుడవని పేరు తెచ్చుకున్నావు.

అత్తనారూ వచ్చారు వారిఔన్నత్యం, నానీచత్వం మాటలద్వారా చేతలద్వారా చూపారు చెప్పదానికి రాలేదు నువ్వు నాచేత వారికి బ్రిహ్మరథం పట్టించావు పక్షపాతం బైట బెట్టుకున్నావు,

నువ్వు సంఘకట్టుబాటును త్రోసిరాజన్నా మావాళ్ళు నిన్నేమనలేదు నిన్ను గౌరవంగానే చూశారు అని మొదలెట్టి, సొరిగూడు అల్లుతూ,నేర్పుగా నీవారి గౌరవమర్యాదలుకాపాడుతూ, నావేపువారిని గేలిచేస్తూ అది హాస్యమనీ వాదించావు సాలిగూట్లో చిక్కుకున్న యీగలాగా తన్నుకున్నా సంతేనాకు పూరటనిచ్చింది అదీగొప్పగాచాటుకున్నావు కాని అదీ (భాంతే వారిని పెంచటానికి డబ్బుచాలదని నాలుగుసార్లు యెబార్షన్ చేయించావు కనికరంలేకుండా నర్సింగ్‌హోమ్‌కి పంపేసి, నీతండ్రికి పాౖణంమీదికి వచ్చిందని వెళ్ళిపోయావు సాలిగూడు చిక్కబడింది. గాలికి తెగేట్టులేదు. మాయమాటలు చెప్పి పండక్కు మీ ఊరువెళ్ళిరా అని తోలేసి, మీవారిని రానిచ్చివారు ఆచారవంతులుట, నేను అనాచారినిట, వర్ణభేదం పాటించక సహపంక్తి భోజనాలు పెడతానుట, అదీ అనాచారం, పెట్టించిందెవరు? వాలినియిబ్బంది పెట్టవద్దనీ, వారువెళ్ళిపోయే దాకా రాగూడదనీ ఆంక్ష పెట్టావు, అలా నీ నిజరూపం చూస్తుండగా నీబంధువులు కొంతమంది, నన్ను క్షమించి, ఆంక్ష తీసేసి, బాంధవినని అంగీకరించివచ్చి తిష్ఠవేసి వారిరోగాలు కుదుర్చుకుని వెళ్ళేవారు ఆవేమి వ్యాధులూ? క్షయ, సన్నిపాతం, మూర్ఛలూ, ఆటలమ్మా, చిత్తచాంచల్యం, ఆస్థ్మా, అవి నిమ్మళించాక వారునన్ను యిదిమనిషే, విడిచేసిన మనిషికాదు అని

రికమెండ్‌చేశాప్, వారిని పొగడమనీ, వారిక్లికు ప్రేగసు వుండాలనీ సలహా యిచ్చారు.

నేనేమి సూచించినా యెదోయిబ్బంది చెప్పి, వచ్చ చెప్పి, దాన్నికాన్సిల్‌చేసేవారు ఫైనాన్షిట్ డిఫికల్టీస్, పొదుపు వుద్యమం అవీ నేనుచూసింది.

ఓ పెద్దయింట్లోవుంచి బదిలీ అనివెళ్ళిపోతే ఆయింటి ఓనరు వచ్చి, నీకింత యిల్లెందుకు, ఖాళీచేయి అనిఖాళీచేయించింది నాసౌశీల్యం కాపాడుకుంటూ పిల్లల్నిసాకుతూ. యిచ్చిన డబ్బు సరిపెట్టుకున్నాను నీ ఫ్రెండ్స్ యిబ్బందుల్లోవున్నారనీ భార్యాలేవటంలేదనీ వెళ్లినాగ్లో జులు వండిపెట్టిరమ్మని తోలితే వెళ్ళివచ్చాను.

అలా నీచిత్తమొచ్చినట్టు వాడుకుని, వాడుకుని చివరికి, నాకారెక్టరెస్సానేషన్ చేయాలని పధకం వేసిదానికిరంగులేసి, లాభాలు చూపి, దయధర్మము మానవత, ప్రైట్ అండ్ ఫల్లిల్ అని నీతులువల్లించి, మీయింట్లోక్రీతదాసిగా శాశ్వతంగా కుక్కపిల్లలాగా వుంచేయాలని చూశావు అప్పటికి డిటాచ్‌మెంట్ బాగా వచ్చేసింది నాకు.

మోసపోవటం నీతిలో ఒక భాగమా? అమకుని వీడెవరో స్త్రీ ధనవంతురాలు అందం స్టేటస్ వున్నాది ఆకర్షిస్తున్నదని వూహించి, నన్ను నేర్పుగావదలించుకోవాలని చూస్తూ. దానికి సంఘమర్యాద అనే రంగుపులుముతున్నాడు, నాకెదోస్టేటస్ వస్తున్నట్లు భ్రమకల్పిస్తున్నాడు అని గ్రహించి, సాలిగూడు తెంపి బయటబడ్డాను.

కర్ణుకు మొదటే రాజరాజు అనే స్టేటస్‌నీ, ద్రౌపది భర్త అనే గౌరవాన్నీ తిరస్కరించి చిరస్మరణీయుడైనాడు కర్ణుడు లేని భారతమూ అంటారు. అంతేగాక, నీవూ అర్జునుడూ అన్న దమ్ములు మీ యిద్దరిలో యెవరు గొప్ప? అని కర్ణునే అడిగితే నాతమ్ముడర్జునుడే గొప్పవాడు కృష్ణపరమాత్మ నాతమ్మునికి గీతోపదేశం చేసి కర్తవ్యం చెపు తిప్పాడు అదివానియోగ్యత, నాకు రాజ్యమూ స్త్రీ అని చూపి ప్రలోభ పెట్టాడు అదినా అయోగ్యత అన్నాడట అదే కర్ణుని ఔదార్యం కర్ణుడు యీసూ అసూయలను జయించాడు.

మంచీగొప్పతనం నీవి, తెలివితక్కువా, చేతగానితనం లేమి, అసహనం, నిర్వహణ చేతగాక పోవటం అవినాలీ.

నీవు నాసాయంతో అమెరికా వెళ్లి అక్కడ స్థిరపడాలని పథకం వేసినట్టున్నావు దానికి పెళ్లి అని రంగుపూశావు నాకద్దు రానని ఔదార్యం వెల్లడిస్తున్నావు అందే మొహం, అవేకళ్లు అదే అందం అదేమోసం నువ్వు నువ్వే. మళ్లావచ్చావు ఈపాటికి నా జవాబు తెలిసివుండాలి అని లేచింది రమాసుందరి,

రమాకాంతం వులిపిరికాగితం పైకి నెట్టి ముఖచిత్రం చూశాడు తానే తనదే అ ముఖచిత్రం।

రమా! అదంతా నిజమేనందాము కాని యీజన్మలో అవన్నీ దిద్దుకుంటాను నిన్ను నొప్పించను చేసినదంతా తప్పే నని ఒప్పుకుంటాను అంటూలేచాడు.

అప్పటికి రమాసుందరి గుమ్మందాటింది సిల్కుషేర్వాణీ గాలికెగిరింది, వరుగెత్తుకెళ్లిపట్టుకో బోయాడు చిక్కని నల్లని, పొడిగావున్న బాబ్డ్‌జుట్టు గాలికి కదలాంది. అందుకోబోయాడు

అందలేదు కనబడుతూనే వున్నది పరుగెత్తాడు నాలుగు రోడ్ల కూడలిలో బోర్లపడి పోయాడు.

అవరోధంవల్ల రాకపోకలు ఆగాయి జనులు పోగై సాయంపట్టి మోసుకెళ్లి ఆదాపునేవునేవున్న నర్సింగ్‌హోమ్‌లో చేర్చి వెళ్ళిపోయారు.

డాక్టరే సుశీల్. మానసికవ్యాధులు కుదిర్చేడాక్టర్.

మెల్లిగా స్మృతి తెప్పించాడు అంతా అడిగి తెలుసుకున్నాడు

అదంతా భ్రమ అన్నాడు తేలిగ్గా

కాని డాక్టర్! ముఖచిత్రం నాదే. నమ్మకపోవటమెలా? దీన్ని యిచ్చిందామే? అదైనా నమ్మరా? అన్నాడు కలవర పడుతూ,

అదా? దానిని ఎన్లార్జ్ చేయమని ఫోటోస్టూడియోలో యిచ్చివెళ్లారు వాళ్లు ఎన్లార్జ్ చేసి మీకొచ్చారు, అదుగోలేబెల్ అట్టమీదున్నది వస్తుండగా యీ భ్రమకి ప్రమాదానికీలోనైనారు ఇంక పెళ్లి ఆలోచనా, విదేశయానం ఆలోచనా మానేయాలి, పెద్దవాడినైనాను అనుకోవాలి అచిత్రం మీరు ఆర్మీలో వుండగా తీయించుకున్నది, అప్పుడూ యిలాగే ఆలోచిస్తూ వుండిపుండాలి. అన్నాడు డాక్టర్.